ప్రజాశక్తి

గురువారం 2 మే 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో మేడే పతాక ఆవిష్కరణ

అరుణ పతాక రెపరెపలు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి మండలంలో, కార్యాలయాల్లో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ మేడే విశిష్టతను గురించి తెలియజేశారు. ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని స్పష్టం చేశారు.



ఒంగోలులో ఘోషా హాస్పిటల్ వద్ద మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఎగరేస్తున్న నాయకులు చీకటి శ్రీనివాసరావు



అభివాదం చేస్తున్న ఇండియా వేదిక నాయకులు

బిజెపిని గద్దె దించటమే లక్ష్యం

- అభ్యర్థుల ప్రచారంలో భాగస్వాములు కావాలి
- ఆలోచించి.. ఓటు వేయాలి
- ఇండియా వేదిక నేతల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అవినీతి మోడీ, బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించటమే లక్ష్యమని ఇండియా వేదిక నాయకులు పేర్కొన్నారు. ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇండియా వేదిక నాయకుల సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకరరెడ్డి మాట్లాడుతూ అవినీతి మోడీ, బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ఇండియా వేదిక ఏర్పడిందన్నారు. దేశాన్ని కాపాడుకునేందుకు, రాజ్యాంగాన్ని సంరక్షించడానికి, భావితరాలకు బాటలు వేయడానికి ఇండియా వేదిక కృషి చేస్తుందన్నారు. ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు రైతులకి రుణ మాఫీ చేస్తానని, నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పిన మోడీ నేటికి వాటిని నెరవేర్చలేదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఇండియా వేదిక అభ్యర్థుల ప్రచారంలో భాగస్వాములు కావాలని, బిజెపి దురగతాలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గ్రూపు మీటింగ్‌లతో పాటు ఓటర్లను కలసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రసంగించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, జాలా అంజయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఆర్.వెంకట్రావు, పివిఆర్ చౌదరి, వీరారెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్దండి మల్లికార్జునరావు, తెలగపూడి బుజ్జి, ఉంగరాల శ్రీనివాసరావు, జాకోబ్, ఎస్‌కె రసూల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రబాబు

చేనేతల కోసం టెక్స్‌టైల్ పార్కు నిర్మిస్తాం..

- చీరాలలో ఐటి టవర్‌ను నిర్మిస్తాం..
- నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం..
- టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-చీరాల, బాపట్ల జిల్లా

చీరాల ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివద్ధి చేస్తామని, చీరాలలో ఐటీ టవర్‌ను నిర్మించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పారు. చేనేతల కోసం టెక్స్‌టైల్ పార్కులను నిర్మించి చేనేతలను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ప్రజాగళంలో ▶ 2లో



చంద్రబాబు సభకు హాజరైన జనం



ప్రచారంలో బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

వైసిపి అభ్యర్థి బూచేపల్లి

5లో ▲



మాట్లాడుతున్న వ్యయ పరిశీలకులు నీనా నిగమ్

అభ్యర్థుల వ్యయాలపై మరింత దృష్టి

8లో ▲

చేనేతల కోసం టెక్స్‌టైల్ పార్కు నిర్మిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా చంద్రబాబు బుధవారం చీరాల జాతీయ రహదారి పక్కన తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చీరాల నియోజకవర్గ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య నేతృత్వంలో జరిగిన బహిరంగసభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. చీరాల చరిత్ర కలిగిన ప్రాంతమన్నారు. ఇక్కడి ప్రజలు 1919లో బ్రిటిష్ వారిని ఎదిరించి పెంచిన పన్నులను కట్టేది లేదంటూ చీరాల-పేరాల ఉద్యమాన్ని నడిపిన చరిత్రను గుర్తుచేశారు. చీరాల నియోజకవర్గ ప్రజలు మొదటి నుంచి టిడిపికి అండగా ఉన్నారని, ఇక్కడ బిసిలు, చేనేతలు అత్యధికంగా ఉన్నారని చెప్పారు. పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇస్తామన్నారు. చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారు. చేనేతలకు ఏడాదికి రూ.25 వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. జీఎస్టీని రద్దు చేస్తామన్నారు. స్వర్ణకారుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, మత్స్యకారులు వేటకు వెళ్లని సమయంలో రూ.25 వేలు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలు ఆర్థిక సాయం ఇస్తామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. ఆక్వా రైతులకు రూపాయిన్నరకే విద్యుత్ ఇస్తామన్నారు. చీరాలలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. కుందేరును అభివృద్ధి చేస్తామన్నారు. తోటవారిపాలెం ఎత్తిపోతల పథకానికి కష్ణాజలాలు అందించి 4000 ఎకరాల ఆయుకట్టుకు అదనపు నీరు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సభలో టిడిపి బాపట్ల ఎంపీ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్, అద్దంకి, పర్చూరు, రేపల్లే ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, అనగాని సత్యప్రసాద్, వేమూరు, చీరాల, సంతనూతలపాడు తెలుగుదేశం అభ్యర్థులు నక్కా ఆనందబాబు, ఎంఎం కొండయ్య, విజయకుమార్, మాజీ మంత్రి పాలేటి రామారావు, బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా విధులు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మే 13న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో నెల్లూరు నోడల్ డిప్యూటీ కమిషనర్ కె హేమంత్ నాగరాజు అన్నారు. ఆయన బుధవారం గిద్దలూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. స్టేషన్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్టేషన్ పరిధిలో తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి గ్రామాలలో అనుమానిత ప్రదేశాలలో చేసిన దాడుల గురించి తగు సూచనలు ఇచ్చారు. నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్, అనధికార మద్యం విక్రయాలు, అక్రమ మద్యం నిల్వల గోడౌన్ల సమాచారం సేకరించి వాటిని అరికట్టాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఫణి కుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



సెబ్ స్టేషన్‌పై సమీక్షిస్తున్న సెబ్ నోడల్ డిప్యూటీ కమిషనర్

యర్రగొండపాలెం: జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో కమిషనర్ ఎం రవిప్రకాశ్ ఆదేశాల మేరకు అనుమానిత ప్రదేశాల్లో దాడులు నిర్వహించాలని నోడల్ డిప్యూటీ కమిషనర్ కె హేమంత్ నాగరాజు అన్నారు. బుధవారం ఆయన యర్రగొండపాలెంలోని స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పని తీరును సమీక్షించారు. స్టేషన్ పరిధిలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి సూచనలు చేశారు. మద్యం ప్రభావం ఎన్నికల మీద చూపకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరిపేందుకు వారి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గూడూరి చెల్సియా

'మా నాన్నను గెలిపించండి'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

టిడిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎరిక్షన్ బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు గూడూరి అజిత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు టిడిపి నాయకులతో కలిసి మండలంలోని ఐనముక్కల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎరిక్షన్‌బాబును, ఎంపిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు శేషాద్రి, సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కోటిరెడ్డి, బాషా, రఫీ, ఇస్మాయిల్, యేసేబు, గాలెయ్య, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **AMANCHI KRISHNA MOHAN,**
S/o. Venkateswarlu, Door No. 5-118,
Main Road, Pandillapalli Village,
Vetapalem Mandal, Bapatla District

Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS PARTY**
(Independent candidates should write "independent" here)

Name of the Election : **General Elections to APLA, 2024**

Name of the Constituency : **106-Chirala Assembly Consistency**

I, **Amanchi Krishna Mohan (Name Of Candidate),** a candidate for the above mentiond election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case No and dated.	Status of case (s)	Section (s) of Acte Concerned
1.	V addl. Jr Civil Judge Cum V Addl Metropolitan Magistrate Court Vijayawada	RC0362020S00 15/2020 Dt:11-11-2020	Pending Trial	U/s 153A, 504, 505 (2), 506 IPC & Section 67 of Information Technology Act, 2000
2.	Addl. Junior Civil Judge Court, Chirala	Cr.No.209/2020 Dt:01-11-2020 Vetapalem Police Station	Under Investi gation	143,147,148,341,427,324 r/w 149 IPC
3.	Mandal Executive Magistrate Vetapalem	Cr.No.208/2020 Dt:30-10-2020 Vetapalem Police Station	Bindover	107 Cr.P.C.
4.	Addl. Junior Civil Judge Court, Chirala	Cr.No.105/2019 Dt:11-04-2019 Vetapalem P.S C.C.No.1417/2023	Pending Trial	143,353,506 r/w 149 IPC Sec.32 of Police Act, Sec7 (1) Criminal Amendment Act
5.	Addl. Junior Civil Judge Court, Chirala	Cr.No.100/2019 Dt:09-04-2019 Vetapalem P.S C.C.No.244/2019	Pending Trial	U/s.353, 188 r/w 34 IPC, Sec.32 of Police Act 18617(1) Criminal Law Amendment Act 1932
6.	Addl. Junior Civil Judge Court, Chirala C.C.No.498/2021	Cr.No.81/2019 Dt:24-03-2019 Chirala Raral P.S	Pending Trial	U/s.188, 171, (E) r/w 34 IPC and Sec. 123B of RP Act
7.	Addl. Junior Civil Judge Court, Chirala	Cr.No.78/2019 Dt:20-03-2019 Chirala Rural P.S C.C.No.981/2022	Pending Trial	U/s.188, 171 E r/w 34 IPC
8.	Addl. Junior Civil Judge Court, Chirala	Cr.No.328/2018 Dt:26-12-2018 Chirala 1Town P.S	Committ al on 22-08-2023 Vide PRC 22/2022	109,143,147,307,323,384,506 r/w 149 IPC
9.	Addl. Junior Civil Judge Court, Chirala	52/2016 Dt:14-02-2016 Chirala 1Town P.S C.C.No.343/2022	Pending Trail	Sec 353, 186, 506 IPC
10.	VII-Additional District And Sessions Judge Ongole	51/2016 Dt:14-02-2016 Chirala 1Town P.S SC.SPL 53/2020	Pending Trail	Sec 323, r/w 34 & Sec 3(1)(s) SC, ST (POA) Act
11.	II Addl. Junior Civil Judge Court, Ongole	41/2016 Dt:11-02-2016 Ongole 1Town P.S C.C.No.1656/2019	Pending Trail	186,500, 341 IPC
12.	Addl. Junior Civil Judge Court, Chirala	7/2016 Dt:08-01-2016 Chirala 1Town P.S	Pending Trail	354, 323 r/w 34 IPC
13.	Addl. Junior Civil Judge Court., Chirala	48/2015 Dt:20-04-2015 Chirala 1Town P.S C.C.No.1127/2019	Pending Trail	143,353,506 R/W 149 IPC, Sec (7(1) Crl Law amnd Act

(B) Details about Cases of Conviction for Crininal Offences

Sl.No.	Name of the Court & date (s) of order (s)	Description of Office (s) & punishment imposed	Maximum punishment imposed
NIL	Not applicable	Not applicable	Not applicable

S/d AMANCHI KRISHNA MOHAN,
S/o. Venkateswarlu, Door No. 5-118,
Main Road, Pandillapalli Village,
Vetapalem Mandal, Bapatla District



ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

ఆదరిస్తే .. అభివృద్ధి చేస్తా : దద్దాల

ప్రజాశక్తి-పిసిపల్లి

తనను ఆదరిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని వైసిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ తెలిపారు. మండల పరిధిలోని చింతగుంపల్లి పంచాయతీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆదరిస్తే మండలాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి, వైసిపి నాయకులు ఓకేరెడ్డి, ఎంపిటిసి భూమిరెడ్డి కొండారెడ్డి, చింతగుంపల్లి సర్పంచి దుంపా సంపూర్ణ, మాజీ సర్పంచి మేకల మాల్యాద్రి, నాయకులు ఉండేలా వెంగళరెడ్డి, డి.జయరామిరెడ్డి, టి.మహేష్, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

జీర్ణకోశ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హాస్పిటల్‌లో దేవరకొండ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు విజయశ్రీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జీర్ణకోశ వాధ్యులపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పేదలకు రాయితీపై వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయితీపై వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గుర్తింపు కార్డు కలిగిన వికలాంగులకు ప్రతి రోజూ 50 శాతం రాయితీపై వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా రెండో శనివారం హెపటైటీస్ బి, సి వ్యాధులకు ఉచిత స్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెపటైటీస్ బి వ్యాక్సిన్ రాయితీపై వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి నాగార్జున

పేదల సంక్షేమానికి కృషి : మంత్రి

ప్రజాశక్తి - మద్దిపాడు

ముంఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని ఘడియాపూడి కాలనీ, నాగన్నపాలెం గ్రామాలలో గడపగడపకు మన నాగార్జున కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదర్శిస్తే మద్దిపాడు మండలానిన సంతనూతలపాడు నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఘడియాపూడిలో బీసీ సామాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. మంత్రి నాగార్జున వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మండవ అప్పారావు, ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, సర్పంచి రామాంజనేయులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి సంతాపం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పేస్ ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థి వెంకటేష్ మృతికి ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఈమేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రోడ్డు దాటుతుండగా బస్సు ఢీకొనడంతో వెంకటేష్ మృతి చెందినట్లు తెలిపారు. వెంకటేష్ ఫేస్ కాలేజిలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడని, అదే కాలేజికి చెందిన బస్సు విద్యార్థి మృతికి కారణం కావడం విచారకరమన్నారు. కాలేజీ యాజమాన్యం ఇప్పటికైనా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు దాటడానికి వీలులేకుండా ప్రమాదాన్ని అరికట్టేందుకు సెంటర్ డివైడర్‌ను ఎత్తుగా నిర్మించాలని, అండర్ గ్రౌండ్ లేదా ఫ్లైఓవర్‌ను నిర్మించి విద్యార్థుల ప్రాణాలు కాపాడేందుకు చొరవ చూపాలని కోరారు.



సార్వత్రిక సమరం





ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబు

ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబు

ప్రజాశక్తి - మార్కాపురం

వివక్ష లేని పరిపాలన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందించారని వైసీపీ ఎంఎల్‌ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. తర్లపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేశారని అన్నారు. అందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టణం సమీపంలో రూ.475కోట్లతో వైద్య కళాశాల నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు మంచిని గమనించాలని కోరారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సూర్యరెడ్డి భూలక్ష్మి, జడ్పిటిసి వెన్న ఇందిరా, వైసీపీ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.



టిడిపిలో చేరిన నల్లమోతువారిపాలెం వైసిపి నాయకులు

టిడిపిపై నమ్మకంతోనే చేరాం

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి సంకీర్ణ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేగేసిన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్నట్లు కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం వైసిపి ఇన్చార్జ్ కుంట రతబాబు, ఎఎంసీ డైరెక్టర్ కుంట సూరయ్య పేర్కొన్నారు. గ్రామానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. రత్నబాబు మాట్లాడుతూ నరేంద్రవర్మ రాజు ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న భరోసాతో వైసీపీని వదిలేసి టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. చంద్రబాబుతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరికి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. ఇక్కుమర్తి రావు నాగాంజనేయులు, సాయి, గరిగంటి రంగారావు, మాడా శేషగిరిరావు, మాడా రాంబాబు, ఇక్కుర్తి సాంబయ్య, ఇక్కుర్తి పూర్ణచంద్రరావు, తాండ్ర ఆదినారాయణ, తాండ్ర సుబ్బారావు, మాడ సాంబయ్య టిడిపిలో చేరారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న నక్క ఆనందబాబు

టిడిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని చంపాడు, బూతుమిల్లి, బెతెల్‌పూరం గ్రామాల్లో టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి నక్కా ఆనందబాబు విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. గడిచిన ఐదేళ్లలో వైసిపి అరాచక పాలన కొనసాగించిందని ఆరోపించారు. గ్రామ పర్యటనలో ఆనందబాబుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.

ప్రజల ఆస్తులు దోచుకోవడానికే
ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపణలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆస్తులు దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఓటు ఆయుధంతో జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని టీడీపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు సూచించారు. ఇసుక దర్శిలోని తన క్యాంప్ కార్యాలయంలో వలపర్ల, మార్టూరు, నాగులపాలెం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఆయన టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించారు. జగన్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి ప్రజల ఆస్తులకు రక్షణ లేకుం డా చేశాడని అన్నారు. జగన్‌ను శాశ్వతంగా ఇంటికి పంప డానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతుల పాస్ బుక్‌లపై జగన్ ఫొటోలు ఎందుకని ప్రశ్నించారు. ఐదేళ్లుండే పాలకుడి ఫొటో శాశ్వత హక్కు పత్రాలపై ఎలా పెడతారని ప్రశ్నించారు. భూమి హక్కుల చుట్టే జగన్ అనాలోచిత నిర్ణయాలెందుకని ప్రశ్నించారు. ప్రజల భూములపై ప్రైవేట్ సంస్థల అధిపత్యం దేనికని అన్నారు. కోర్టు పరిధి కూడా తప్పించి సర్వాధికారాలు వాళ్ల పరిధిలో పెట్టుకోవడం దారుణమన్నారు. తమ ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామన్నారు. రైతాంగాన్ని విస్మరించిన ప్రభుత్వానికి ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు



చీరాల వచ్చిన చంద్రబాబుతో ఏలూరి మాటామంతీ..

తాగునీటి సమస్య పరిష్కరిస్తా : గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని 11వ వార్డులో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపీగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. టిడిపి ప్రభుత్వ కాలంలోనే పట్టణంలో అంతర్గత సిమెంటు రోడ్ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. పేదలకు సిఎం సహాయ నిధి నుండి ఆర్థిక బరోసా ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.85కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. టిడ్కో గృహాలు, ఎన్టీఆర్ గృహాలు పెద్ద ఎత్తున అందించి ప్రజలకు అండగా ఉన్నామని అన్నారు. టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా ప్రజల మంచినీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రూ.35 ఫించన్ మొదట ఎన్టీఆర్ ప్రారంభించారని అన్నారు. దానిని చంద్రబాబు రూ.75 చేశారని తెలిపారు. మరలా 2014లో రూ.200 పించన్‌ను రూ.2వేలకు పెంచింది చంద్రబాబేనని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే ఒకేసారి రూ.3వేలు ఫించన్ ఇచ్చేవారని అన్నారు. రూ.వెయ్యి పెంచడానికి జగన్‌రెడ్డికి ఐదేళ్లు పట్టిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఏప్రిల్ నెల నుంచే రూ.4 వేలు ఫించన్ ఇస్తామని అన్నారు. జగన్‌రెడ్డి రాష్ట్రంలో బీజేపీని విమర్శించి ఢిల్లీ వెళ్లి మోకరిల్లుతాడని అన్నారు. బిజెపి పొత్తులో ఉన్నప్పుడే కేంద్ర సహకారంతో ముస్లింల కోసం హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్శిటీని టిడిపి తీసుకొచ్చి ముస్లింల విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు. ముస్లింల ఆర్థిక ప్రగతి కోసం ఫైనాన్స్ కార్పొరేషన్, దుల్హన్, రంజాన్‌తోఫా వంటి పథకాలను టిడిపి తీసుకొచ్చిందని అన్నారు. ఇమామ్‌లకు, మౌజాంలకు గౌరవ వేతనం, మసీదు మరమ్మత్తులకు రంజాన్ మాసంలో నిధుల కేటాయింపు, ముస్లిం మైనారిటీలకు అన్ని విధాలా టిడిపి న్యాయం చేసిందని అన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్

అశోక్ బాబు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు మండలంలో విస్తృతంగా ప్రచారం చేశారు. మండలంలోని పెదలంక, పెసర్లంక, చింతమోటు, వెల్లటూరు, పెదపులువరు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వైసిపి మేనిఫెస్టోను వివరించారు. అడుగడుగునా అశోక్ బాబుకు ఘన స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ముందుకు కొనసాగడానికి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. తాను ప్రకాశం జిల్లా వాసిని అయినప్పటికీ అమృతలూరు మండలం కూచిపూడిలో నివాసం ఉంటూ ప్రజలకు దగ్గరయ్యానని పేర్కొన్నారు. తనకు ఆధార్ కార్డు, ఓటు హక్కు ఇదే గ్రామంలో ఉన్నాయని తెలిపారు. తనపై పోటీ చేసిన ఆనందబాబుకు ఏ ఒక్క నివాస ఆధారం వేమూరులో లేదని అన్నారు. ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, సర్పంచ్ దారా రవికిరణ్మయి, పెసర్లంక, చింతమోటు, పెద పులివర్రు సర్పంచ్లు వెంకటేశ్వరరావు, గుమ్మడి శంకర్రావు, నిలా ఉషారాణి రమేష్, మల్లేశ్వరరావు, బాలాజీ, కుందేటి రమేష్, అవతార్పు శ్రీనివాసరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి అశోక్ బాబు

టిడిపిలో చేరిన నరాలశెట్టి ప్రకాశరావు

ప్రజాశక్తి - బాపట్ల

మున్సిపల్ మాజీ చైర్మన్, వైసిపి సీనియర్ నాయకులు నరాలశెట్టి ప్రకాశరావు చీరాలలో జరిగిన బహిరంగ సభకు విచ్చేసిన చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపి ఆవిర్భావం నుండి వైసిపిలో పట్టణ అధ్యక్షునిగా పనిచేశారు. వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కోన రఘుపతికి అత్యంత సన్నిహితంగా మెలిగిన ప్రకాశరావు మున్సిపల్ చైర్మన్ పదవిని ఆశించారు. అయితే బాపట్ల పురపాలక సంఘంలో ఐదు పంచాయతీలు విలీనం చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది. ఆయా గ్రామాలు పట్టణంలో విలీనం చేసేందుకు వీల్లేదం టూ ఆయా గ్రామాలకు చెందిన పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడం వెనుక రఘుపతి ప్రమేయం ఉన్నందు వల్లనే పురపాలక సంఘానికి ఎన్నికలు జరగలేదని ప్రకాశరావు ఆరోపించారు. రఘుపతిని విభేదించారు. ఆ నేపథ్యంలోనే పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుండి తటస్థంగా ఉన్న ఆయన తాజాగా టిడిపిలో చేరారు.




చంద్రబాబు కుడివైపు నరాల శెట్టి ప్రకాశరావు

ఇండియా వేదిక అభ్యర్థిని గెలిపించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బిజెపితో అంటగాకుతున్న టిడిపి, జనసేన, వైసిపికి ప్రత్యామ్నాయంగా ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అడుసుమల్లి కిషోర్ బాబును గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. మండలంలోని కొండ మంజులూరు, పంగులూరు, చిన్న మల్లవరం, కల్లంవారి పాలెం, బూదవాడ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కొల్లగొట్టి పెడుతుందని ఆరోపించారు. ఈ పదేళ్ల కాలంలో పేదరికం విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరిస్తే వేలాది మంది ఉద్యోగులు రోడ్డున పడతారని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు నిధులు విడుదల చేయకపోయినా మాట్లాడని టిడిపి, వైసిపిలకు పరిపాలించే హక్కు లేదని అన్నారు. ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రాయిని వినోద్ బాబు, గుడిపాటి మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కె సురేంద్ర పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ బాబు

విద్యాశాఖాధికారిగా అజయ్‌బాబు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండల విద్యాశాఖాధికారి-1గా బి అజయ్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పని చేసిన రాఘవరావు ఉద్యోగ విరమణ చేయటంతో నూతనంగా అజయ్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఆయన చిన్నగంజాం నుండి ఇంకొల్లు మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనను కలిసి సత్కరించారు.



సార్వత్రిక సమరం



టిడిపితోనే పేదల సంక్షేమం : గొట్టిపాటి



గొట్టిపాటి లక్ష్మిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-దర్శి

టిడిపితోనే పేదల సంక్షేమం సాధ్యమని టిడిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. తాళ్లూరు మండలం బెల్లంకొండ వారిపాలెం, కొత్త పాలెం, కొరపాటి వారిపాలెం శివరాంపురం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను తెచ్చినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాయకులు రాచకొండ వెంకట్రావు, కైపు రామకోటిరెడ్డి, గొర్రెపాటి వేణు, ఎం. హనుమంతరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్శిలో ఇంటింటి ప్రచారం..

దర్శి నగర పంచాయతీలో వదల రోడ్‌లో, ఆరో వార్డులో గొట్టిపాటి లక్ష్మీ భర్త లలిత సాగర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపిలో చేరారు. లలిత సాగర్, నగర పంచాయతీ ఛైర్మన్ నారశెట్టి పిచ్చయ్య వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల ఉదోగ్య విరమణ చేసిన విఆర్ఒ పిచ్చమ్మ మృతిచెందగా ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుమారుడు శ్రీనివాసరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంకణాల అంజనేయులు

బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-కొండపి

దేశాన్ని అన్ని విధాలుగా ఆధోగతి పాలు చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పిలుపు నిచ్చారు. కొండపి మండలం పెరిదేపిలోని ముప్పరాజు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం సభ్యుల సమావేశం ఎం. చిన్న బ్రహ్మయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటకు తెస్తామని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, అవినీతిని అరికడతామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ చెప్పిన మాటలన్నీ నీటి మూటలు అయ్యాయని విమర్శించారు. గడచిన పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూలిపోయిందన్నారు. రైతుల ఆదాయాలు రెట్టింపు కాకపోక ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలు తమ రక్త మాంసాలు, త్యాగాలతోటి సష్టించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అంబానీ ఆధానీ లకు అప్పనంగా మోడీ ప్రభుత్వం కట్టబడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను నిత్యం పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలను మోపుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్రంలోని అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ బిజెపికి భజన చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపికి తమ స్వార్థ ప్రయోజనాల కోసం వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మద్దతు పలుకుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఇండియా వేదిక పేరుతో కాంగ్రెస్, వామపక్షాలు బిజెపికి వ్యతిరేకంగా ఉన్న శక్తులను కలుపుకొని ముందుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సిపిఐ సిపిఎం కలిసి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఇండియా వేదిక అభ్యర్థులకు మద్దతు తెలపాని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కెజి. మస్తాన్, మండల నాయకులు మల్లెల కొండయ్య, ఎం. పెద్ద పేతురు, అంగలకుర్తి బ్రహ్మయ్య, ఎ. సూరిబాబు, ఎల్. పరిశుద్ధ రావు, పుట్టా రామారావు, నరసింగరావు, కామని బ్రహ్మయ్య, ఎ. జాంబులు, మోషే తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా



ప్రచారం నిర్వహిస్తున్న ఇండియా వేదిక అభ్యర్థులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధ్యమని ఇండియా వేదిక బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జేడీ శీలం, ఇండియా వేదిక సంతనూతల పాడు నియోజక వర్గ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ తెలిపారు. మండల పరిధిలోని తిమ్మ సముద్రం, ముప్పాళ్ళ , ఈదుమూడి, మట్టిగుంట ,ఉప్పు గుండూరు, నాగులుప్పలపాడు, అమ్మనబ్రోలు, నిడమా నూరు గ్రామాల్లో సిపిఎం నాయకులతో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై తొలిసంతకం పెట్టనున్నట్లు తెలిపారు. మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటువేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిన బిజెపి , దానికి మద్దతూ ఇస్తున్న టిడిపి జనసేన కూటమిని, నిరంకుశ వైసిపిని ఓడించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, యువతకు ఉద్యోగ అవకాశాలు , రైతులకు పెట్టుబడి పై 50 శాతం కలిపి సామినాథన్ కమీషన్ ప్రకారం మద్దతు ధర కల్పించనున్నట్లు తెలిపారు. లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా వేదిక అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ , నాయకులు జి.బసవపున్నయ్య, యు. వెంకటేశ్వర్లు, ఎన్.రామారావు, కె. శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు, నాయకులు శ్రీపతి ప్రకాశం, తుమ్మల న ు బ్బా రా వు , గ ా డ ా రి ఆదినారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ కష్ణమూర్తి, నల్లూరి రమేష్, కాంగ్రెస్, సిపిఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : బూచేపల్లి



వైసిపిలో చేరిన వారితో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

గ్రామాల అభివృద్దే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ముండ్లమూరు మండల పరిధిలోని కంభంపాడు, బొట్లపల్లి, నాయుడు పాలెం, మారెళ్ళ, గంగన్నపాలెం గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు గతంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని తెలిపారు. ఇప్పుడు మళ్లీ బూటకపు హామీలు ఇస్తున్నారని ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. శివప్రసాద్ రెడ్డి వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందిని, ముండ్లమూరు ఎంపిపి సుంకర సునీత, బ్రహ్మానందరెడ్డి, వైసిపి నాయకులు సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

సిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఈనెల 3న నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి కోరారు. చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనిగిరి నియోజక పరిధిలోని ఆరు మండలాలకు చెందిన వైసిపి నాయకులు , కార్యకర్తలు, బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కనిగిరి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం, డాక్టర్ పెరుగు మురళీకష్ణ, గోవర్ధన్ రెడ్డి,మాలకొండ రెడ్డి, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన వారితో మంత్రి సురేష్

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ, మూలగుంటపాడు, సుందర్ నగర్‌కు చెందిన 8 కుటుంబాల వారు బుధవారం వైసిపిలో చేరారు. శింగరాయకొండలోని మంత్రి క్యాంప్ కార్యాలం వద్ద వైసిపి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో గద్దల రాజేష్, వంకాయలపాటి సుధాకర్, గద్దల ఆశీర్వదం, గుబ్బాని రవి, గుబ్బాని మురళి, బాపట్ల చిరంజీవి, పోకూరి సంజీవ, గద్దల సామేలు పార్టీలో చేరారు. మంత్రి సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మసనం వెంకటరావు, చుక్కా కిరణ్‌కుమార్, పసుపులేటి శ్రీనివాసరావు, పరిశీలకులు పిచ్చియ్య యాదవ్, దావులూరి ఆదాం, కుంచాల రవి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే స్వామి

కొండపిని అభివృద్ధి చేస్తా : స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఎన్నికల్లో తనను ఆదరిస్తే కొండపి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. టంగుటూరు మండల పరిధిలోని ఆలకూరపాడు, కారుమంచి, వెలగపూడి, తాళ్లపాలెం, అనంతవరం, జయవరం, కాకుటూరివారిపాలెం, జమ్మలపాలెం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను తెచ్చినట్లు తెలిపారు. ఈ పథకాల ద్వారా పేదలందరికీ లబ్ధి కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయ్‌కుమార్, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి బెల్లం జయంత్‌బాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కందుకూరి రాంబాబు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట అంబేద్కం నగర్‌కు చెందిన పలువురు టిడిపిలో చేరారు. టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరిక

హనుమంతునిపాడు : మండల పరిధిలోని సీతా రామపురం గ్రామ మాజీ సర్పంచి షేక్ మహబూబ్ బాషా, 15 ముస్లిం కుటుంబాలు ,పది ఎస్‌సి కుటుంబాల వారు టిడిపి కనిగిరి నియోజక అభ్యర్థి డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. డాక్టర్ ఉగ్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డిమ్మ వెంకటేశ్వర రెడ్డి, గంగరాజు యాదవ్, జిలాని, కనకరాజు పాల్గొన్నారు.

వాడవాడలా ఎర్రజెండా రెపరెపలు


ఒంగోలు సిపిఎం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఎర్రజెండాలు రెపరెపలాడాయి. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పని ప్రదేశాలు, కార్యాలయాలలో ఎర్రజెండాలను ఎగురవేశారు. సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలో మొత్తం 38 సెంటర్లల్లో జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో 1,800 మంది ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. ఎల్‌బిజి భవన్ వద్ద నిర్వహించిన మేడే సదస్సులో సిఐటియు జిల్లా వ్యవస్థాపక కార్యదర్శి వై.సిద్దయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు ఉత్సాహంగా జరుపుకునే కార్యక్రమం మేడే అని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు సిహెచ్. రాంబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి టి.మహేష్, నగర ఉపాధ్యక్షులు జి.రమేష్, దామా శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకుడు శ్రీనివాసులు, మున్సిపల్ యూనియన్ నాయకులు కొర్నెపాటి శ్రీనివాస రావు, యు.రత్నకుమారి, కె.గోపి, టి.విజయమ్మ, కె.సామ్రాజ్యం, ఆర్.రాములు, కె.వెంకటేశ్వర్లు, ఎం.బాబూ రావు, ఎపి మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు సిహెచ్.చిరంజీవి,కృష్ణమోహన్, సురేంద్ర, బాషా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్బారావు, భవన్నారాయణ, సుబ్బారెడ్డి, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, జిల్లా నాయకులు పి.శీనివాసరావు, బివి.రావు, ఎస్‌కె.మీరావలి, కె.వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కెవి.సుబ్బమ్మ, రాజేశ్వరి, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు గోపి, వెంకట్రావు, చంద్ర, బిఎస్‌ఎన్‌ఎల్ నాయకుడు యాసిన్, ఎల్‌ఐసి బ్రాంచి కార్యదర్శి పారా శ్రీనివాసరావు, ఎల్‌ఐసి ఏజంట్ల రాష్ట్ర నాయకులు కె. బాలచంద్రం, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ నాయకులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, శ్రీధర్ బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపిని ఓడించాలి

కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్ధయ్య ప్రజలకు, కార్మికులు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద సిపిఎం పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం సిద్ధయ్య మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం, కార్మికుల హక్కుల కోసం ఆనాడు కార్మికులు పోరాడి రక్తం చిందించారన్నారు. ఆ కార్మికుల పోరాట ఫలితంగానే నేడు ఎనిమిది గంటల పని విధానం అమల్లో ఉందని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం మరింత ఉత్సాహంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎస్‌కె. మాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కార్యాలయంలో...

మేడే సందర్భంగా ఏడుగుండ్లపాడులోని ప్రజాశక్తి కార్యాలయంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ మేడే విశిష్టత గురించి తెలియజేశారు. అనంతరం ప్రజాశక్తి జనరల్ మేనేజరు ఎంఎల్‌వి. ప్రసాదరావు మాట్లాడారు. ఎ. సువర్ణరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

కొప్పోలులో...

కొప్పోలు గ్రామంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి శింగమనేని శ్రీకాంత్, ఆర్‌టిసి యూనియన్ జిల్లా నాయకుడు పి. శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు బొడపాటి రాఘవరావు, శింగమనేని హనుమంతరావు, ఆవుల వెంకటయ్య, ఆవుల ఆంజనేయులు, గంగాడి నాగేశ్వరరావు, మధిర ఆదినారాయణ, వై. శ్రీనివాసరావు, కె. కోటయ్య, నల్లగట్ల శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగులు దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, పెళ్లూరి వెంకటరావు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ సిఐటియు జెండాను సీనియర్ నాయకుడు ఎస్. తిరుపతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఊసా వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి.రఫియా, విఆర్‌ఎ ఇండ్ల రామలింగయ్య, అంగన్‌వాడీలు అనురాధ, నారాయణమ్మ, రజని, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు

వెలిగండ్ల : మేడే సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు రాయళ్ల మాలకొండయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి యానాది రావు, ఎ. రంగస్వామి, బాల కాశి, పి. రవి, రాజేష్, ఖాజావలి, రంజాన్, బాల కాశయ్య, కారుమంచి సిద్ధయ్య, నాగేశ్వరరావు, ఎ.చిన్న రంగయ్య, కాసింపీరా, కత్తి మోసే, రాయల చిన్నమ్మి, ఎ.రమేష్ పాల్గొన్నారు.

చీమకుర్తి : మేడే సందర్భంగా ఆర్‌ఎల్‌పురం పంచాయతీ పరిధిలోని హంసా మినరల్స్, వాసవీ గ్రానైట్, ఎపిఎండిసి కార్యాలయం,కెఎంబి గ్రానైట్ కంపెనీల వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు జెండా ఎగుర వేశారు. అనంతరం కార్మికుల చేత మేడే ప్రతిజ్ఞ చేయించారు మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ముఠా వర్కర్స్ యూనియన్, ఎన్‌ఎస్‌పి ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాలు ఎగుర వేశారు.ఆయా కార్యక్రమాల్లో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. వీరాంజనేయులు, పల్లాపల్లి ఆంజనేయులు, పూసపాటి వెంకటరావు, నుగ్గు శ్రీను, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.ఓబులేషు, అప్పలనాయుడు, బి.ప్రసాదు, సివిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిందె ఆంజనేయులు, ఎన్‌ఎస్‌పి ఎంప్లాయీస్ నాయకుడు మల్లికార్జున, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ, ఏడుకొండలు పాల్గొన్నారు.

కనిగిరి : శ్రమజీవుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా నాయకుడు జివి. కొండారెడ్డి తెలిపారు. స్థానిక సుందరయ్య భవనం వద్ద మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూరసాని తిరుపతమ్మ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజక అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి, సిఐటియు నాయకులు పిసి.కేశవరావు, జి.శ్రీను, బడుగు వెంకటేశ్వర్లు,ఎస్‌కె. బషీరా, కాశయ్య , నరేంద్ర, రమణమ్మ, ప్రసన్న పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పు గుండూరులోని బస్టాండ్ సెంటర్ సిఐటియు, భవణ నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు వాటర్ ప్లాంట్ వద్ద ఆటో కార్మికులు, మెకానిక్ యూనియన్ల ఆధ్వర్యంలో సిఐటియు జెండాను మెకానిక్ కార్మికుల యూనియన్ నాయకులు పాలపర్తి బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు జి. బసవ పున్నయ్య. రామారావు, శ్యాంసన్ , సెల్వం, శ్రీను, కె.శ్రీను, యు.వెంకటేశ్వర్లు, కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పామూరు : మేడే సందర్భంగా పామూరు పట్టణంలో సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 15 సెంటర్లల్లో జెండాలు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, నాయ కులు షేక్ అల్లాభక్షు, రామయ్య, కాశీంసాహెబ్, ,శ్రీను ,సుల్తాన్, బాబు, ఆంజనేయులు, వెంకటరావు ,కొండయ్య , శ్రీను ,ఇమామ్ ,పిచ్చిరెడ్డి, సుబ్బారావు , పాల్గొన్నారు.

కొండపి : మేడే సందర్భంగా ఆర్‌టిసి కూడలి వద్ద, గాంధీబొమ్మ సెంటర్, తహశీల్దారు కార్యాలయం వద్ద, విద్యుత్ కార్యాలయం వద్ద జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కెజి.మస్తాన్, సిఐటియు నాయకులు వందనం, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.శివ నాగబాబు. విద్యుత్ లైన్‌మెన్లు, షిఫ్ట్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ

శింగరాయకొండ: స్థానిక శాంతి థియేటర్ వద్ద భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, సివిల్ సప్లయి గోడౌన్ కార్మికుల ఆధ్వర్యంలో జెండాను ఎగుర వేశారు. ఆయా కార్యక్రమాల్లో సిఐటియు నాయకులు టంగుటూరి రాము టి.రామమూర్తి, చిమటా సుబ్బారావు, ఇమామ్ , సుబ్బారావు, బాబూరావు, శివ. నక్క మాలి, సూర్యనారాయణ, సంజీవరావు , కోటేశ్వరరావు, మాచర్ల సురేష్, శివా, చిన్న తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో....

గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు మండల కార్యదర్శి మోజెస్ ఆధ్వర్యంలో జెండాను ఎగుర వేశారు. టంగుటూరు టోల్ ప్లాజా వద్ద కార్మికులు జెండాను ఎగరవేశారు. ఆయా కార్యక్రమాల్లో టి. వెంకటరావు, ఎం. యానాది, టి. శేషారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరు రాము, టోల్ ప్లాజా కార్మికులు తిరుమలరావు, కాశి , రాజేష్, కోదండం, సతీష్, రాజారావు పాల్గొన్నారు. తహశీల్దారు కార్యాలయంలో విఆర్‌ఎల అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు వివేకానంద, సుందరావు,రవి, నారాయణ ప్రభాకర్, మల్లెల కష్ణ, శ్రావణి పాల్గొన్నారు.

జరుగుమల్లిలో....

ఎంపిడిఒ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ వేసుపోగు మోజెస్, సిపిఎం నాయకులు తన్నీరు సుబ్బారావు, బెజవాడ శివయ్య, కెవి. శేషయ్య, జి.అంకయ్య, శ్రీనివాస్, ఆంజనేయులు, జి. సుబ్బారావు, రమణయ్య పాల్గొన్నారు.


చీమకుర్తిలో జెండా ఆవిష్కరిస్తున్న కాలం సుబ్బారావు

హనుమంతుని పాడు : మేడే సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఉపాధి కూలీల సంఘం నాయకులు కత్తి మత్తయ్య ఆవిష్కరించారు.సిఐటియు జెండాను సిఐటియు మండల కార్యదర్శి ఏసు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు, .వై.మూర్తి, ప్రవీణ్, పేతురు, రమేష్, రాములు, కాశయ్య, నారాయణ, వినయ్, ఏలియా, రామయ్య పాల్గొన్నారు.

కురిచేడు : మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు పి.రహంతుల్లా, కమ్మిలి అశోక్, సాల్మన్, ఇస్సాక్, లక్ష్మయ్య, చిట్టెమ్మ, ఏసమ్మ, నాగమణి పాల్గొన్నారు.

మద్దిపాడు : మేడే సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, అధ్యక్షుడు కాసిం, బేగ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, హుస్సేన్, జబ్బర్, రవి, బాబు పాల్గొన్నారు.

దర్శి : మేడే వేడుకలను సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు తాండవ రంగారావు, గోగు వెంకయ్య, ఉప్పు నారాయణ, ఎస్‌కె.కాలేబాషా జెండాలు ఎగరవేశారు. ఎఐటియుసి జెండాలను రాష్ట్ర నాయకడు రవీంద్రనాథ్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, కాటంశెట్టి హనుమంతరావు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, కరుణానిధి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతో అన్ని వర్గాలకూ మేలు

- ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి - ఇస్లాంపేటలో ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాలకు మేలు కలుగుతుందని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి తెలిపారు. ఒంగోలు నగరంలోని ఇస్లాంపేటలో కాంగ్రెస్ పార్టీ ఒంగోలు ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తురకపల్లి నాగలక్ష్మి బుధవారం నిర్వహించిన ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఒంగోలు నగరంలో ఇస్లాం పేట 1, 2 లైన్లు, బిలాల్ నగర్, ప్రకాశం కాలనీ, కబేలా బజార్, అద్దంకి బస్టాండ్, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, రిక్షాల బజారు, లారీల కుంటలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఈదా సుధాకరరెడ్డి మాట్లాడుతూ బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే



ప్రచారంలో ఈదా సుధాకర్‌రెడ్డి

ముస్లింలకు రావాల్సిన 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతుందన్నారు. ముస్లిం సోదరి సోదరులకు ఒక్క సారి ఆలోచించాలని, బిజెపి గెలిపిస్తే 4 శాతం రిజర్వేషన్లు రావన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు ఉద్యోగాలు ఉంటే బిజెపి ప్రభుత్వం నడవదని చెబుతున్నారని, ఆ వర్గాలు ఉద్యోగాలు చేయకూడదా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓటు వేస్తే కష్టాలలోకి వెళ్ళటం తప్పదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓడించి రాజ్యాంగాన్ని, దేశాన్ని, హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఒంగోలు ఎమ్మెల్యే అభర్థి తురకపల్లి నాగలక్ష్మి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధీ చేయలేదన్నారు. ఒంగోలు ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డిని, తనను గెలిపించాలని కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్దండి మల్లికార్జున రావు, తెగలపూడి బుజ్జి, ఉంగరాలు శ్రీనివాస్, జాకబ్, పఠాన్ కరిముల్లా ఖాన్, పఠాన్ అయూబ్ ఖాన్, అబ్దుల్ రవూస్, కరీం బేగ్, షేక్ బాబా, షేక్ ఖాజా, షేక్ అరీఫ్, రవి పాల్గొన్నారు.



మేడే జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మేడే స్ఫూర్తిని కొనసాగించాలి

ప్రజాశక్తి-మేదరమెట్ల

కార్మికులంతా ఏకం కావాలని, మేడే స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఎం నాయకులు మోంద్రు ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని ప్రాసంగులపాడులో సిపిఎం ఆఫీస్‌లో మేడే జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం ప్రాసంగులపాడు శాఖ కార్యదర్శి శావా కోటేశ్వరరావు, లక్ష్మణ్‌రావు, కంచర్ల సుధాకర్‌రావు, హరిబాబు, సురేష, శ్రీనివాస్, నండికోలు సుబ్బారావు, రాజారావు, సత్యమూర్తి పాల్గొన్నారు.

శరణాలయంలో అన్నదానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



భోజనం వడ్డిస్తున్న సుబ్బారావు

ఏపీ ట్రాన్స్కో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ బెల్లం శ్రీరామమూర్తి పెద్దకర్మ సందర్భంగా కుమారులు సురేష్ కుమార్, రమేష్ ఆధ్వర్యంలో శివం శరణాలయంలో వృద్ధులకు ఒక రోజు మూడు పూటలా పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించారు. శివం సంచార వాహనం ద్వారా నగరంలోని 300 మంది పేదలకు అన్నదానం చేశారు.



మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్న మెడికల్ ఆఫీసర్ సంధ్య

ఎంసిహెచ్‌లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వేసవిలో 'ఎండకు చల్లచల్లగా' పేరుతో ఒంగోలు, మాతాశిశు వైద్యశాలలో దాతల సహకారంతో చేపట్టిన మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నెల రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతోంది. బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య ప్రారంభించారు. గర్భిణులకు, చిన్నారులకు, పేషెంట్లకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ సతీష్ మాట్లాడుతూ మజ్జిగ పంపిణీకి దాతలు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'మాగుంట' కుటుంబసభ్యుల ప్రచారం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావును గెలిపించాలని కోరుతూ మాగుంట కుటుంబ సభ్యులు, దామచర్ల కుటుంబసభ్యులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఒంగోలు నగరం 20 వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టి రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరదలు శశికళ, చెల్లెలు సంధ్య, మేన కోడలు క్షత్రియ, కీర్తిరెడ్డి ఆత్మకూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు. అదేవిధంగా ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి

పాల్గొన్న దామచర్ల కుటుంబం



ప్రచారంలో మాగుంట, దామచర్ల కుటుంబాలు

దామచర్ల జనార్దనరావు సతీమణి నాగసత్యలత, అక్క మాధవి, మరదలు డాక్టర్ హిమ బిందు, సాయి రామ్, 20వ డివిజన్ అధ్యక్షులు హరిబాబు, నాయకులు నల్లూరి అశోక్, హరి, నరసయ్య, శ్రీను, సుబ్బారావు పాల్గొన్నారు.

శింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు గ్రామపంచాయతీ లో బుధవారం తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి చెల్లెలు సుధ, రజిత రెడ్డి, మేనకోడలు ప్రణతిరెడ్డి, హితా రెడ్డి పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఐనాబత్తిన రాధిక , ఉప్పుటూరి రజనీ, పోలిశెట్టి మాధురి, పూసల ప్రమీల, రత్నగిరి అంజమ్మ, నల్లబోతులు భారతి, ఇందిరా, కష్ణవేణి, ఏ మాధవి, ఎం స్వప్న, ఎన్ ఆదిలక్ష్మి, ఎం జయమ్మ, ఐనాబత్తిన రాజేష్ పాల్గొన్నారు.

అభ్యర్థుల వ్యయాలపై మరింత దృష్టి

- నగదు, మద్యం పంపిణీపై పటిష్ట నిఘా
- అధికారులతో వ్యయ పరిశీలకులు నీనా నిగమ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికలలో నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చు చేయకుండా వారి వ్యయాలపై మరింత దష్టి సారించాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగమ్ తెలిపారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆమె ప్రకాశం భవనంలో కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి సుమిత్ సునీల్, జిల్లాకు వచ్చిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రోహిత్ ఇండోరా, సాతే సందీప్ ప్రదీప్ రావు, డ్యూక్ బిశ్వాస్, కన్నయ్య పొద్దార్ లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల పరిశీలన కోసం ప్రకాశం భవనములో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. కార్యక్రమంలో ఏఎస్‌పి కె.నాగేశ్వరరావు, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారులు పాల్గొన్నారు.

మద్యం, నగదు పంపిణీని అరికట్టాలి..

బాపట్ల జిల్లా: ఓటర్లను ప్రలోభ పెట్టే మద్యం, నగదు, బహుమతుల పంపిణీని అధికారులు పూర్తిగా అరికట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు ఎంఎస్ నీనానిగం చెప్పారు. వ్యయ పర్యవేక్షణ కమిటీ, అనుబంధ విభాగాల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం జరిగింది. అనంతరం మీడియా సెంటర్, వెబ్ క్యాస్టింగ్, సోషల్ మీడియా, వ్యయ కమిటీ, గ్రీవెన్స్ సెల్ విభాగాలను ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా కలిసి పరిశీలించారు. సమావేశంలో ఎస్‌పి వకుల్‌జిందాల్, ఎన్నికల పార్లమెంట్ నియోజకవర్గం వ్యయపరిశీలకులు ఎస్.అరుణకుమార్, వ్యయపరిశీలకులు స్వప్నిల్ సాహెబ్ రావు, మరో పరిశీలకులు కనహయ్య పద్దార్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, వ్యయ పర్యవేక్షణ కమిటీ జిల్లా నోడల్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం

కూటమి అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి–బిజెపి–జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఒంగోలు నగరంలోని 34,35వ డివిజన్‌లలో కూటమి ఉమ్మడి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారు, బ బిజెపి ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ యానం చిన్న యోగయ్య యాదవ్ చేపట్టిన రోడ్ షో ఉత్సాహంగా సాగింది. రోడ్ షోలో పలువురు మహిళలు హారతులిచ్చి దామచర్ల జనార్ధనరావుకి స్వాగతం పలికారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, మాలెంపాటి కృష్ణారావు, కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు

దామచర్ల జనార్ధనరావు



ప్రచారంలో దామచర్ల జనార్ధనరావు

మదన్, పసుపులేటి సునీత, జనసేన పార్టీ నగర అధ్యక్షులు మలగా రమేష్, చిట్టెం ప్రసాద్, చనపతి రాంబాబు, బిజెపి నాయకులు బొద్దులూరి ఆంజనేయులు, టిడిపి–బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, 34, 35 డివిజన్ల అద్యక్షులు, కార్యదర్శులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రబాబు

పార్టీ మారిన వారికి

గుణపాఠం చెప్పండి

బలరాంపై ధ్వజమెత్తిన చంద్రబాబు

ప్రజాశక్తి-చీరాల

చీరాలలో జరిగిన ప్రజాగళంలో సభలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మరోసారి కరణం బలరామకృష్ణమూర్తిపై ధ్వజమెత్తారు. 2019లో దేశం పార్టీపైన ఉన్న అభిమానంతో ఏకపక్షంగా మీరంతా బలరాం కు ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఇప్పుడు ఆ పెద్దమనిషి ఎక్కడున్నాడు అని సభకు హాజరయిన వారిని చంద్రబాబు ప్రశ్నించారు. పనుల కోసం కక్కుర్తి పడేవారు మనకు అవసరం లేదన్నారు. గత ఎన్నికల్లో దేశం ఎమ్మెల్యేలుగా గెలిచిన గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, అనగాని సత్యప్రసాద్ ఇబ్బందులు పడినా అడ్డదారులు తొక్కకుండా నిలిచారన్నారు. దేశం పార్టీని వీడిపోయిన వారు రాజీనామా చేసి వెళ్ళాల్సింద న్నారు.మరలా టిడిపిలోకి వస్తాం.. ఓటు వేసి గెలిపించండి అని చెబుతున్నారన్నారు. అలాంటి వారికి గుణపాఠం చెప్పాలని చంద్రబాబు పిలుపు నిచ్చారు.

టిడిపిలో చేరిన అయినాబత్తిన ఘనశ్యాం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ఏఎంసి మాజీ ఛైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక దామచర్ల నివాసంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు సమక్షంలో అయినాబత్తిన ఘనశ్యాం పార్టీలో చేరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, పి.వెంకటేశ్వర్లు, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండే శ్రీనివాసులు, మిరియాల కృష్ణ, పల్లపోతు వెంకటేశ్వర్లు, నాదెండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాగుంట, జనార్ధన్‌తో ఘనశ్యాం